VEGA
JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers


# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 138

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

సోమవారం 26 అక్టోబర్ 2026


## ఏపీ వైపు దూసుకొస్తున్న 'అర్ణబ్'.. అధికారులను అప్రమత్తం చేసిన చంద్రబాబు

- ఏపీకి 'అర్ణబ్' తుపాను ముప్పు
- అక్టోబర్ 28న బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం
- తీరం దాటే సమయంలో గంటకు 140 కి.మీ వేగంతో పెనుగాలులు
- భారీ వర్ష సూచనతో అప్రమత్తమైన ప్రభుత్వం, రంగంలోకి ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు
- తుఫాను సన్నద్ధతపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష



**అమరావతి,కలంకౌంటర్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం 'అర్ణబ్' తుపానుగా బలపడుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, సహాయక కార్యక్రమాలపై ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, డీజీపీ హరీశ్ గుప్తా, వివిధ జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీ అధికారులతో పాటు వ్యవసాయ, విద్యుత్, ఇరిగేషన్, హోం, వైద్యారోగ్య, పౌరసరఫరాలు, పురపాలక, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పక్కా ప్రణాళికతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ప్రస్తుతం విశాఖపట్నానికి తూర్పు ఆగ్నేయంగా 850 కిలోమీటర్లు, కాకినాడకు 930 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్న వాయుగుండం వేగంగా బలపడుతోంది. ఇది అక్టోబర్ 26 ఉదయానికి తుపానుగా, అదే రోజు రాత్రికి తీవ్ర తుపానుగా, 27వ తేదీ నాటికి అతి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అక్టోబర్ 28న ఉదయం నుంచి మధ్యాహ్నం లోగా బాపట్ల--విశాఖపట్నం మధ్య తీరం దాటవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుత అంచనాల ప్రకారం కోనసీమ--యానాం--కాకినాడ తీర ప్రాంతంలో తీరం దాటే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని, కొన్ని సందర్భాల్లో గాలి వేగం గంటకు 140 కిలోమీటర్ల వరకు చేరవచ్చని హెచ్చరించారు.

## తుపాను హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి-హోంమంత్రి అనిత



**అమరావతి,కలంకౌంటర్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం అతి తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉండటంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను ప్రభావంతో సోమవారం నుంచి విస్తారంగా వర్షాలు, మంగళ, బుధవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉండటంతో హోంమంత్రి వంగలపూడి అనిత అధికార యంత్రాంగానికి కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలి..** తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా జాతీయ విపత్తు స్పందన దళం ఎన్డీఆర్ఎఫ్,ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని హోంమంత్రి సూచించారు.

**మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దు..**తుపాను హెచ్చరికల నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని హోంమంత్రి సూచించారు. బీచ్‌లలోకి పర్యాటకుల ప్రవేశాన్ని నిషేధించాలని అధికారులను ఆదేశించారు. సముద్రంలో భారీ అలలు ఎగసిపడే ప్రాంతాల్లో సెల్ఫీలు తీసుకోవడం, ఇతర ప్రమాదకర కార్యకలాపాలకు పాల్పడటం వంటివి చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**అధికారిక హెచ్చరికలను పాటించాలి..** తుపాను ప్రభావం దృష్ట్యా రైతులు, ప్రజలు తమ పనుల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హోంమంత్రి అనిత కోరారు. సోషల్ మీడియాలో ప్రచారమయ్యే వదంతులను నమ్మవద్దని, వాటిని ఇతరులకు పంపవద్దని సూచించారు. విపత్తుల నిర్వహణ సంస్థ, రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) జారీ చేసే అధికారిక హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మచిలీపట్నం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రార్థించాను

### –కూటమి మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదా











**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలంతా సుఖ సంతోషాలుతో, పాడి పంటలతో, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించినట్లు మచిలీపట్నం కూటమి మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదా తెలిపారు. ఆదివారం చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు, సంఘ పెద్దలను ఆత్మీయంగా కలుసుకుని వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రార్థనల్లో పాల్గొని దేవుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో శాంతి, సౌభ్రాతృత్వం, మతసామరస్యం వెల్లివిరియాలని ప్రార్థించినట్లు . అన్ని మతాల ప్రజలను సమానంగా గౌరవిస్తూ ముందుకు సాగడమే తన అభిమతమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజాసేవే పరమావధిగా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేందుకు కృషి చేస్తానని తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రజలందరి ఆదరాభిమానాలు తనకు ముఖ్యమని అన్నారు. ప్రజలు ఆదరిస్తే ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతానని తెలిపారు. నగర అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రజల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశీస్సులు, అభిమానమే తనకు కొండంత బలమని పేర్కొన్నారు. మచిలీపట్నాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రజలతో మమేకమవుతూ.. అన్ని వర్గాల ఆదరణ పొందుతూ.. మచిలీపట్నం అభివృద్ధే లక్ష్యంగా కూటమి మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదా ముందుకు సాగుతున్నారు.







## మార్కాపురం మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నాం

### – మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి .





**మార్కాపురం,కలంకౌంటర్:** మార్కాపురం మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేయనున్నామని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అందరూ గెలవబోతున్నారని మార్కాపురం పట్టణంలోని రెండు, మూడు వార్డుల్లో ప్రచార కార్యక్రమంలో కందుల నారాయణరెడ్డి పాల్గొని ప్రసంగించారు. అత్యంత వెనుకబడిన ప్రాంతంలో మొదటినుండి ఇప్పటివరకు తనకి ప్రజలతో తెలుగుదేశం కార్యకర్తలతో మంచి అనుబంధం ఉందని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది నేనేనని అన్నారు . సిసి రోడ్లు, సిసి డ్రైన్లు పూర్తిగా త్వరలోనే అభివృద్ధి చేస్తున్నామని ప్రజలకు ఏ కష్టం వచ్చినా మీ వెన్నంటే ఉంటామని అన్నారు. ఈ ప్రాంతాన్ని గతంలో మేమే అభివృద్ధి చేశామని భవిష్యత్తులో కూడా అభివృద్ధి చేస్తామని అన్నారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి వక్కలగడ్డ మల్లికార్జున , కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తే ఈ ప్రాంతంలో మునుపెన్నడూ లేని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి వక్కలగడ్డ మల్లికార్జున ,కూటమి నాయకులు వార్డు తెలుగుదేశం, జనసేన, బీజేపి కౌన్సిలర్ అభ్యర్థులు నాయకులు పాల్గొన్నారు. ప్రచారంలో పూలదండలతో స్వాగతం..

## తుఫాన్ వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తం కావాలి

### -ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచన



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** తీవ్రమైన తుఫాను వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో అతి తీవ్రమైన తుఫాను వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరికలు ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకించి నాగాయలంక, కోడూరు మండలాల్లో తీర ప్రాంతాల్లో ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. నిత్యావసరాలు కొనుగోలు చేసి ఉంచుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే పరిస్థితులు ఉన్నందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అధికారుల సూచనల మేరకే నడుచుకోవాలని, పునరావస శిబిరాలకు వెళ్లాలని కోరితే వారికి సహకరించాలని సూచించారు. పశుసంపదను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని, తీవ్రమైన తుఫాను కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందని చెప్పారు. అధికారులు ప్రభుత్వం తరఫున చేపట్టవలసిన చర్యలు చేపడతారని తెలిపారు. ప్రజలు సహకరించడమే కాకుండా తమకు తాము జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వాతావరణ హెచ్చరికలు ఎప్పటికప్పుడు గమనించాలని ఎమ్మెల్యే కోరారు.

# వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్ని గెలిపించండి - మాజీ మంత్రి వెలంపల్లి





**విజయవాడ,కలంకౌంటర్ :** నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు విస్తృత ప్రచారం నిర్వహించారు. 34వ డివిజన్ పరిధిలోని స్వాతి థియేటర్ వద్ద ప్రారంభమైన ఈ ప్రచార కార్యక్రమం గుడివాడ రామారావు వీధి, హనుమాన్ వీధి, బ్యాంక్ సెంటర్, చర్చి రోడ్, కోళ్లఫారం రోడ్, గాంధీ బొమ్మ రోడ్, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ లలో స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు వేలాదిగా తరలివచ్చి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాలలో పర్యటిస్తూ నగర మేయర్ వైఎస్సార్సీపీ అభ్యర్థి రాయన భాగ్యలక్ష్మిని, 34వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి యరడ్ల ఆంజనేయ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. 34వ డివిజన్ పరిధిలో మాజీ కార్పొరేటర్, ప్రస్తుత అభ్యర్థి యరడ్ల ఆంజనేయ రెడ్డి గత ఐదేళ్లపాటు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అంకితభావంతో సేవలందించారన్నారు. కూటమి పాలకులు కేవలం అమరావతి పేరు చెబుతూ చారిత్రక విజయవాడ నగరాన్ని నిలువునా ముంచుతున్నారని, నగర రూపురేఖలను ఒక పాతబస్తీగా, అభివృద్ధికి నోచుకోని శివారు పట్టణంలా మార్చే కుట్ర చేస్తున్నారని హెచ్చరించారు. భవిష్యత్తులో మళ్లీ రాబోయేది వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని, విజయవాడను అమరావతి కంటే మిన్నగా, అమరావతిని దాటే రీతిలో అభివృద్ధి పథంలో నడిపిస్తామని స్పష్టం చేశారు. కూటమి కుట్రలను తిప్పికొట్టడానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని నిండు మనసుతో ఆశీర్వదించాలని, నగర మేయర్ అభ్యర్థి రాయన భాగ్యలక్ష్మిని, 34వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి యరడ్ల ఆంజనేయరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## ప్రచారంలో పేర్ని కిట్టు




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక 29 వ డివిజన్ వైసీపీ కార్పొంటర్ అభ్యర్థి షేక్ అచ్చెభా ఎన్నికల ప్రచారం లో ముందంజలో ఉన్నారు. వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి పేర్ని కిట్టు, మేయర్ అభ్యర్థి లంకా జ్యోతి ప్రచారం లో పాల్గొని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.

## స్మార్ట్ ప్రచారం

- లక్షల మందికి సందేశాలు
- గ్రామ స్థాయి నుంచి మొదలు

**ఒంగోలు,కలంకౌంటర్ :** ఎన్నికల ప్రచారం తీరు మారింది.సాంకేతిక పరిజ్ఞానం సద్వినియోగం చేసుకుంటున్నారు.ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీలు అభ్యర్థులు, స్వతంత్ర్య అభ్యర్థులు స్మార్ట్ ప్రచారం వేదికగా చేసుకుంటున్నారు. సోషల్ మీడియా ద్వారా క్షణాల్లో ప్రచార పర్వం లో దూసుకెళ్తున్నారు. ఒకప్పుడు ఎన్నికలు అనగానే ఎక్కడ చూసినా వాలంటీర్లు, కరపత్రాలు, గోడ బ్యానర్లు కనిపించేవి. వీటిని తయారు చేసుకునేందుకు కంప్యూటర్ సెంటర్ల వద్ద క్యూ కట్టేవారు. వదిలిపెట్టకుండా ప్రచారం చేయడం కూడా గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉండేది. నాయకులు, కార్యకర్తలు ప్రతి ఓటరును కలుసుకునేందుకు ప్రచారం నిర్వహించేవారు. రాత్రింబవళ్లు పార్టీ జెండాలు, కరపత్రాలు, బ్యానర్లతో ఎన్నికల సందడి కనిపించేది. ప్రస్తుతం టెక్నాలజీ పుణ్యమా అని ప్రచార తీరు మారిపోయింది. పార్టీ విధానాలకు సన్నిహితంగా ఉండే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రచారం కొత్త రూపు సంతరించుకుంది. ఇప్పుడు అంతా సోషల్ మీడియానే ప్రచార వేదికగా మారింది. వాట్సాప్, డిజిటల్ కరపత్రాలను తయారు చేసుకుని, వాటిని సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కొంతమంది అభ్యర్థులు తమ ప్రాంతాల్లో ప్రచార వాట్సాప్ గ్రూపులను ప్రచారానికి వినియోగించుకుంటున్నారు. మరికొందరేమో ప్రత్యేకంగా సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయిస్తున్నారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చును అధికారులు లెక్కిస్తారు. ప్రతి అభ్యర్థి గరిష్ఠంగా ఎంత మేర ఖర్చు చేయాలన్నది ఎన్నికల సంఘం స్పష్టంగా పేర్కొంది. అంతకుమించి ఎన్నికల్లో ఖర్చు పెడితే అభ్యర్థులు అనర్హులయ్యే అవకాశం ఉంటుంది. ఈ ఖర్చును లెక్కించేందుకు అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నారు. అభ్యర్థి ప్రచార సమయంలో ప్రతి ఖర్చునూ ఈ బృందాలు లెక్కిస్తాయి. జెండాలు, బ్యానర్లు, కరపత్రాల నుంచి వాహనాలు, భోజనాలు, ప్రత్యేక ప్రకటనల వరకు లెక్కల్లోకి వస్తాయి. సోషల్ మీడియా లేనప్పుడు ఈ ఖర్చులను లెక్కించడం అధికారులకు సులభంగా ఉండేది. ప్రస్తుతం ప్రచారం రూపం మారడం వారికి తలనొప్పిగా మారింది. సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారాలను గుర్తించడం ఒక ఎత్తయితే, వాటి ఖర్చులను లెక్కించడం మరో ఎత్తు. నిబంధనల ప్రకారం పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచి అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ప్రచారం ఆపేయాలి. ప్రత్యేకంగా వీటిని కట్టడి చేసేందుకు పోలీసు, ఇతర యంత్రాంగం ఉంది. సోషల్ మీడియా వేదికగా జరిగే ఎన్నికల ప్రచారాన్ని కట్టడి చేయడం కష్టమే. గ్రామస్థాయి ఎన్నికల్లో సైతం స్మార్ట్ ప్రచారం ప్రభావం కనపడుతోంది.

## గిద్దలూరులో ఎన్డీయే కూటమి కీలక సమావేశం అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



సమావేశంలో ప్రసంగిస్తున్న బిజెపి ఎంఎల్సీ సోము వీర్రాజు

**గిద్దలూరు,కలంకౌంటర్ :** గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కార్యాలయంలో ఎన్డీయే (టీడీపీ–బీజేపీ–జనసేన) కూటమి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు , బిజెపి జిల్లా అధ్యక్షులు పివి కృష్ణారావు పాల్గొన్నారు. గిద్దలూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి బలపరిచిన బీజేపీ అభ్యర్థి జేవీ.నారాయణతో పాటు బరిలో ఉన్న కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు వ్యూహాలపై నేతలు చర్చించారు..ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి పాలుగుళ్ల శివ సాయి ప్రతాప్ రెడ్డి కూటమికి పూర్తి మద్దతు ప్రకటించారు..అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ కూటమి శ్రేణులు సమన్వయంతో పనిచేసి ఎన్డీయే బలపరిచిన అభ్యర్థులందరినీ భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మూడు పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న బిజెపి ఎంఎల్సీ సోము వీర్రాజు

## వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

-- కలెక్టర్ ఎం. విజయ సునీత



**మార్కాపురం,కలంకౌంటర్ :** డివిజన్, మండల కేంద్రాల్లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల నిల్వలు సిద్ధం చేయాలన్నారు. గర్భిణులను ముందుగానే గుర్తించి సురక్షిత ఆసుపత్రులకు తరలించాలన్నారు. తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా జనరేటర్లు, ట్యాంకర్లు సిద్ధం చేయాలని కోరారు. రేషన్ షాపుల్లో నిత్యావసర సరుకుల కొరత లేకుండా చూడాలన్నారు. దెబ్బతిన్న రహదారులు, కాలువలకు ముందస్తు మరమ్మతులు చేపట్టాలన్నారు. ఫైర్ స్టేషన్లలో బోట్లు, లైఫ్ జాకెట్లు, రెస్క్యూ పరికరాలు సిద్ధంగా ఉంచాలన్నారు . స్థానిక సంస్థల ఎన్నికల సామగ్రికి వర్షం, తేమ నుంచి రక్షణ కల్పించాలన్నారు.ఆస్తి, పంట నష్టాల వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా కార్యాలయానికి నివేదించాలని కోరారు.

## ఆర్యవైశ్య సామాజిక వర్గానికి వైస్ చైర్మన్ పదవి ఇస్తాం

-మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు




**వినుకొండ,కలంకౌంటర్ :** పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులో వై కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం, వ్యాపార వాణిజ్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి మాజీ శాసనసభ్యులు, బొల్లా బ్రహ్మనాయుడు , మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పిఎస్. ఖాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి పి.ఎస్. ఖాన్‌తో పాటు పట్టణంలోని 36 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తే, ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన కొత్తమాసు సాంబశివరావు(శివ)ను మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం,కలంకౌంటర్ :** మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆదివారం కుప్పం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి రాజ్ కుమార్, 27వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి శ్యాంసుందర్ తరఫున ప్రచారంలో పాల్గొని, ఇంటింటా వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి సారధ్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై వివరించడం జరిగింది. ఓటర్లు తమ విలువైన రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వెయ్యాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఓటర్లను కోరారు.

## 18వ వార్డులో ప్రచారాన్ని హోరెత్తిస్తున్న కూటమి (టిడిపి) కౌన్సిలర్ అభ్యర్థి వేములపాటి చంటి.....

- వార్డు అభివృద్ధికోసం ఓటెయ్యాలని ఓటర్లకు వినతి.....
- సామాజిక వర్గాల మద్దతుతో వార్డులో పాగా.....



18వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి వేములపాటి చంటి ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారంలో సైకిల్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న కౌన్సిలర్ అభ్యర్థి వేములపాటి చంటి

**గిద్దలూరు,కలంకౌంటర్ :** గిద్దలూరు మున్సిపల్ ఎన్నికలలో18వ వార్డు నుంచి కూటమి(టిడిపి) కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేములపాటి చంటి ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. వార్డులోని ప్రతి ఓటరును కలిసి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్నారు. స్థానిక రాజకీయాలలో సామాజిక వర్గాల మద్దతుతో విజయాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. కూటమి పార్టీలు బిజెపి,జనసేన, టిడిపి లతో కలిసి వార్డులోని స్నేహితులు, బంధువులు, శ్రేయోభిలాషులను ఎన్నికల ప్రచారంలో దించి తనను గెలిపించాల్సిందిగా కోరుతున్నారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సహకారంతో వార్డు లో రోడ్లు, డ్రై న్లు , మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తానని అంటున్నారు. వార్డులో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందించే తమకు సైకిల్ గుర్తు పై ఓటేసి గెలిపించాలని కోరుతున్నారు....

## కనకదుర్గమ్మను గెలిపిస్తే మార్కాపురం అభివృద్ధి ఎలా ఉండాలో చేసి చూపిస్తాం

- మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు




ఎన్నికల ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్సార్ సీపీ ఛైర్మన్ అభ్యర్థి కనకదుర్గ

**మార్కాపురం,కలంకౌంటర్ :** మార్కాపురం మున్సిపల్ ఎన్నికలలో ఛైర్మన్ అభ్యర్థి కనకదుర్గ ను గెలిపిస్తే పట్టణ అభివృద్ధి ఎలా ఉండాలో చేసి చూపిస్తామని మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి మార్కాపురం ఇన్చార్జి అన్నా రాంబాబు అంటున్నారు. పట్టణ అభివృద్ధే లక్ష్యంగా,ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతామని అన్నా రాంబాబు స్పష్టం చేశారు. నవంబర్ 1తేదీన జరుగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ కనకదుర్గను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మార్కాపురం పట్టణంలోని 4,6వ వార్డులలో అన్నా రాంబాబు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను స్వయంగా కలుసుకుంటూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ కనకదుర్గకు మద్దతుగా నిలిచి,ఫ్యాన్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి,వేయించి గెలిపించాలని కోరారు.

**మౌళిక వసతుల అభివృద్ధే మాప్రధాన లక్ష్యం:** ప్రచారంలో భాగంగా ప్రజలతో మమేకమైన అన్నా రాంబాబు మార్కాపురం పట్టణంలో నెలకొన్న సమస్యలు,ప్రజల అవసరాలు,భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.ప్రజల ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా పట్టణాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.తాగునీరు,రోడ్లు,డ్రైన్లు ప్రధాన ప్రాధాన్యత అంశాలుగా పనిచేస్తామన్నారు. మార్కాపురం జిల్లా కేంద్రంగా విస్తరిస్తున్న నేపథ్యంలో పట్టణంలో పెరుగుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాల్సి ఉందన్నారు.పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సమగ్ర రూట్‌మ్యాప్ సిద్ధం చేశామని పేర్కొన్నారు. మార్కాపురం ప్రజలు ఒక్కసారి ఆలోచించి,పట్టణ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవాలని అన్నా రాంబాబు కోరారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ఓటర్లను కలుసుకుంటూ,వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి మద్దతు కోరారు.

## గడప గడపకు వైసీపీ అభ్యర్థి





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక 47 వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి ఎస్ ఎన్ గుప్తా ఆదివారం గడప గడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. గత ప్రభుత్వం లో మాజీ మంత్రి పేర్ని నాని చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు గుర్తు చేస్తూ, మీ కుటుంబ సభ్యుడిగా ఆదరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## కౌన్సిలర్ అభ్యర్థి కొప్పు సంధ్యారాణి ఏకగ్రీవం



**మార్కాపురం,కలంకౌంటర్ :** పట్టణ తెలుగుదేశం పార్టీ 19వ బ్లాక్ కౌన్సిలర్ గా కొప్పుల సంధ్యారాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . ఈమేరకు వారు రిటర్నింగ్ అధికారి చేతుల మీదుగా డిక్లరేషన్ ఫామ్ అందుకున్నారు. పలువురు టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.




# వార్డులో 2కోట్లతో అభివృద్ధి చేశా..

- సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారుడికి అందించా..
- ఓటేసి గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేస్తా.....
- 10 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి లొక్కు రాజమ్మ.....



లొక్కు రాజమ్మ ప్రచారంలో ఆర్యవైశ్య నాయకులు జనార్ధన్.



ఎన్నికల ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న లొక్కు రాజమ్మ, రమేష్ లు

**గిద్దలూరు,కలంకౌంటర్ :** గిద్దలూరు నగర పంచాయతీ పదవ వార్డులో సుమారు రెండు కోట్ల రూపాయలతో అభివృద్ధి పథకాలు అమలు చేశానని వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న లొక్కు రాజమ్మ తెలిపారు. వార్డులో అత్యంత సుందరంగా అంబేద్కర్ స్మృతి వనం (పార్కు)ను 16 లక్షలతో నిర్మించామన్నారు. నటరాజ్ బజారులో సిమెంట్ రోడ్డు, బాలుర ఉన్నత పాఠశాల నుండి మైదుకూరు రోడ్డు వరకు వెడల్పాటి డ్రైన్ నిర్మించానన్నారు. 40 లక్షల రూపాయలతో 8 బోర్లు పైపులైన్లు నిర్మించి వార్డులో నీటి ఎద్దడి తీర్చానని అన్నారు. గిద్దలూరు పట్టణ దాహార్తి తీర్చే గుండ్లమోటు పైప్ లైన్ మొట్టమొదటలోనే ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించి నీటిని సరఫరా చేసినట్లు తెలిపారు. వార్డులో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి రేషన్ కార్డులు ఇంటి స్థలాలు, హడ్కో గృహాలు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహకారం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశానని లొక్కు రాజమ్మ, లొక్కు రమేష్ లు తెలిపారు. వార్డు లో ప్రచారం సందర్భంగా తమను ఆదరించి ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. ఎన్నికలలో గెలిస్తే మరింత అభివృద్ధి చేస్తామని , ఆదర్శ వార్డు గా తీర్చి దిద్దితామని అన్నారు. నవంబర్ 1వ తేదీన జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని కోరుతున్నారు.

# గిద్దలూరు లాన్ టెన్నిస్ కోర్టుకు రోలర్ బహుకరణ...




**గిద్దలూరు,కలంకౌంటర్ :** మార్కాపురం జిల్లా గిద్దలూరులోని లాన్ టెన్నిస్ కోర్టుకు టెన్నిస్ క్రీడాకారుడు దప్పిలి వినోద్ రెడ్డి తండ్రి కీర్తిశేషులు దప్పిలి రాజేంద్రప్రసాద్ రెడ్డి జ్ఞాపకార్థం 25వేల రూపాయలు ఖరీదు చేసే టెన్నిస్ రోలర్ ను బహుకరించారు. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్. జి. కె.మోహన్ రెడ్డి మాట్లాడుతూ టెన్నిస్ క్రీడను ప్రోత్సహించుట కొరకు అభివృద్ధి చేయుట కొరకు రోలర్ను బహుకరించిన వినోద్ రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. గిద్దలూరు లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సి.హెచ్ రంగారెడ్డి, రిక్రియేషన్ క్లబ్ కోశాధికారి త్రిమూర్తి రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ భాష,కోశాధికారి రంగయ్య, ఉపాధ్యక్షుడు శివప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ టపావళి, జాయింట్ సెక్రెటరీ చంద్రశేఖర్, సీనియర్ టెన్నిస్ క్రీడాకారులు జీవి రాఘవులు,కోటయ్య గౌడ్, రామచంద్రారెడ్డి ,డాక్టర్ శ్రీనివాసులు, కోచ్ మురళీమోహన్ రెడ్డి, డాక్టర్ సందీప్, మహేష్ కుమార్, అబ్దుల్లా, ప్రదీప్ రెడ్డి, పృథ్వీ రెడ్డి,టెన్నిస్ మార్కర్స్ నాగరాజు ఓబులేసు మొదలైన వారు వినోద్ రెడ్డిని తమ హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు.

# నిత్యావసర ధరల పెరుగుదలపై శ్రీదేవి ఆవేదన..
# గుంటూరు నగర సమస్యలపై విమర్శలు!



**గుంటూరు,కలంకౌంటర్ :** నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుంటూరు మేయర్ అభ్యర్థి తాడికొండ శ్రీదేవి ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో మౌలిక సదుపాయాల సమస్యలు పరిష్కారం కావడం లేదని, కొద్దిపాటి వర్షానికే రోడ్లు నీటమునుగుతున్నాయని విమర్శించారు. బియ్యం, వంట నూనె, పప్పులు వంటి నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్య కుటుంబాలు జీవనం సాగించడం కష్టంగా మారిందని శ్రీదేవి పేర్కొన్నారు. ఒకప్పుడు కిలో బియ్యం రూ.30 నుంచి రూ.35 వరకు ఉండేదని, ప్రస్తుతం ధరలు భారీగా పెరిగాయని అన్నారు.

**వర్షం పడితే రోడ్లు జలమయం.. ట్రాఫిక్‌తో ప్రజలకు ఇబ్బందులు!..** గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొద్దిపాటి వర్షం కురిసినా రోడ్లు నీటమునుగుతున్నాయని శ్రీదేవి విమర్శించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, చిన్న సందుల్లో సైతం వాహనాల రద్దీతో ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు.

# రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేయాలి -అంబటి రాంబాబు







**గుంటూరు,కలంకౌంటర్ :** గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. 75వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ప్రియాంకతో పాటు మేయర్ అభ్యర్థి తాడికొండ శ్రీదేవిని గెలిపించాలని, ఓటర్లు తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి మద్దతు తెలపాలని కోరారు. గత శాసనసభ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలైందని, తాను సత్తెనపల్లిలో ఓడిపోయానని అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఎన్నికల అనంతరం రెండున్నర సంవత్సరాలు గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని విమర్శించారు.

**పెరిగిన నిత్యావసర ధరలతో సామాన్యులకు ఇబ్బందులు..** బియ్యం, వంట నూనె, పప్పులు వంటి నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంబటి రాంబాబు అన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి ఇస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని, అయితే ఆ హామీ అమలుపై ప్రశ్నలు ఉన్నాయని విమర్శించారు.

# తెలంగాణ నుంచి వాసవి పెనుగొండ పుణ్యక్షేత్రానికి భక్తుల రాక



**పెనుగొండ,కలంకౌంటర్ :** పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలోని ప్రసిద్ధ వాసవి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి భక్తులు విచ్చేశారు. ఈ సందర్భంగా భక్తులు వాసవి మాతను భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం అనంతరం భక్తులు తమ ఆనందాన్ని, సంతృప్తిని వ్యక్తం చేశారు. వాసవి మాత ఆలయ దర్శనం ఎంతో ప్రశాంతతను, ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని భక్తులు పేర్కొన్నారు. పెనుగొండ వాసవి పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక విశిష్టతను చాటుతూ భక్తులను ఆకర్షిస్తోందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. తెలంగాణ నుంచి వచ్చిన భక్తులతో పుణ్యక్షేత్రంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

# వైఎస్సార్ సీపీ రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డిని కలిసిన వైసీపీ నేతలు..

**మార్కాపురం,కలంకౌంటర్ :** మార్కాపురంలో మాజీ శాసనసభ్యులు , గిద్దలూరు వైఎస్సార్ సీపీ ఇన్చార్జి కేపీ నాగార్జున రెడ్డి ఇంట్లో వైఎస్సార్ సీపీ రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డిని వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వైపాలెం ఎమ్మెల్యే టి.చంద్రశేఖర్, గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం వైఎస్సార్ సీపీ ఇన్చార్జి అన్నా రాంబాబు, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు...



# మర్యాద పూర్వక కలయిక





**నరసరావుపేట,కలంకౌంటర్ :** మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులతో కలిసి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రితో ఆత్మీయంగా మాట్లాడి పరస్పరం యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది. నాగసరపు సుబ్బరాయ గుప్తాతో పాటు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొని మంత్రితో ఆత్మీయంగా ముచ్చటించారు.

# యువత గల్లీ గొడవలు వదిలి రాజకీయాల్లోకి రండి

రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్




**నర్సీపట్నం,కలంకౌంటర్ :** యువత గల్లీల్లో చిన్నపాటి గొడవలకు వెళ్లి తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని, దానికి బదులుగా రాజకీయాల్లోకి వచ్చి చట్టాలు చేసే స్థాయికి ఎదగాలని రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ పిలుపునిచ్చారు. నర్సీపట్నం బలిఘట్టం 25వ వార్డు అభ్యర్థి యువ నాయకుడు గవిరెడ్డి లక్ష్మి గణేష్ ఆధ్వర్యంలో సుమారు 300 మంది యు-ంవతతో "యువతరం మన భవిష్యత్తు" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ చింతకాయల విజయ్ హాజరయ్యారు. ఈ సమావేశంలో యువతను ఉద్దేశించి ఎంపీ విజయ్ మాట్లాడుతూ.. పనులను రేపు చేద్దాంలే అని వాయిదా వేసే (ప్రోక్రాస్టినేషన్) అలవాటును యువత ముందుగా మానుకోవాలని సూచించారు. ఏదైనా ఒక మంచి పనిని లేదా వ్యాయామాన్ని 22 రోజుల పాటు క్రమం తప్పకుండా చేస్తే, అది మన మెదడుకు శాశ్వత అలవాటుగా మారిపోయి సక్సెస్ వైపు నడిపిస్తుందని ఆయన వివరించారు. యువత కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా, ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించుకుని పాలసీలు రూపొందించే నాయకులుగా ఎదగాలని ఎంపీ ఆకాంక్షించారు. నర్సీపట్నం మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా ఎంతో అనుభవం ఉన్న చింతకాయల పద్మావతి, 25వ వార్డు కౌన్సిలర్ గా యువకుడు విద్యావంతుడు గణేష్ పోటీలో ఉన్నారు అత్యధిక మెజారిటీతో తనను గెలిపించి వార్డు అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా కోరారు. ?యువత అడిగిన పలు ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు చెప్పిన ఎంపీ చింతకాయల విజయ్, నర్సీపట్నం అభివృద్ధికి సంబంధించి పలు కీలక హామీలు ఇచ్చారు:. యువత ఫిట్‌నెస్, ఆరోగ్యం మెరుగుపరచుకోవడానికి వీలుగా నర్సీపట్నంలో ఒక 'ఓపెన్ జిమ్'ను ఏర్పాటు చేయాలని ఒక యువతి కోరగా, తప్పకుండా ఏర్పాటు చేస్తామని ఆయన సానుకూలంగా స్పందించారు. యువత కార్పొరేట్ ఇంటర్వ్యూలు ఎదుర్కోవడానికి అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం నేర్పించడానికి మేధా చిరంజీవి లాంటి నిపుణులతో ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. . ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, బలిఘట్టం నాయకులు యువత తదితరులు పాల్గొన్నారు.















స్థానిక 17వ డివిజన్‌లో వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి ఉడత్తు సాయి కిరణ్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఇంటింటికి వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

-మచిలీపట్నం,కలంకౌంటర్:





వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులు శీలం భారతీ, శీలం బాబ్జీ, పోలిమెట్ల సాంబశివరావు లు ఆదివారం చర్చి లో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని వీరి గెలుపు కోసం ప్రార్థించారు.

-మచిలీపట్నం,కలంకౌంటర్:

# ఆశీర్వదించండి

-23 వ డివిజన్ టిడిపి అభ్యర్థి బచ్చుల కల్పన








**మచిలీపట్నం,కలంకౌంటర్ :** తనను ఆశీర్వదించి గెలిపిస్తే డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని,ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని 23 వ డివిజన్ టిడిపి అభ్యర్థి బచ్చుల కల్పన ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. ఆదివారం డివిజన్ లో విస్తృత ప్రచారం నిర్వహించారు.

## మద్దతుతో వార్డులో సత్తా చాటనున్న 7వ కౌన్సిలర్ అభ్యర్థి ముద్దర్ల లక్ష్మీదేవి....



సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న టిడిపి నాయకులు...



ఎన్నికల ప్రచారంలో వార్డు కౌన్సిలర్ లక్ష్మీ దేవి భర్త ముద్దర్ల శ్రీను...

**గిద్దలూరు,కలంకౌంటర్ :** గిద్దలూరు పట్టణంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో ఏడవ వార్డు నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముద్దర్ల లక్ష్మీదేవికి వార్డు ప్రజల నుండి ఆదరణ లభిస్తోంది.గిద్దలూరు పట్టణ రాజకీయాలలో రెండు దశాబ్దాల అనుభవం, రెండు పర్యాయాలు కౌన్సిలర్ గా గెలుపొందిన ముద్దర్ల శ్రీను, ముద్దర్ల లక్ష్మీదేవిలు వార్డులలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో 7వ వార్డు కౌన్సిలర్ గా నిలుచున్న ముద్దర్ల లక్ష్మీదేవిని గెలిపిస్తే ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సహకారంతో వార్డును అభివృద్ధి చేస్తానని అంటున్నారు. వార్డులోని ప్రజలతో ఆత్మీయ బంధువుగా మెలిగే ముద్దర్ల శ్రీను లక్ష్మీదేవికి ఎన్నికల ప్రచారంలో ఓటర్లు బ్రహ్మ రథం పడుతున్నారు.

## థాంక్యూ ఎమ్మెల్యే సార్..

**కందుకూరు, కలంకౌంటర్ :** ఎంపీటీసీ ఎన్నికల్లో వెనుకబడిన వర్గానికి చెందిన నాకు అవకాశం కల్పించారు. మీ నమ్మకాన్ని నిలబెట్టేలా పనిచేస్తాను. మీ సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటాను. థాంక్యూ సార్.... అని లింగసముద్రం మండలం ముత్యాలపాడు గ్రామానికి చెందిన కనపర్తి సాయిసురేఖ సంతోషం వ్యక్తం చేశారు. లింగసముద్రం మండలం ముత్యాలపాడు ఎంపీటీసీ ఎన్నికల బరిలో తెలుగుదేశం పార్టీ తరఫున నిలిచిన సాయి సురేఖ ఏకగ్రీవం కాబోతున్నారు. ఈరోజు కందుకూరులోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి సాయి సురేఖ, చంద్రమౌళి దంపతులు ధన్యవాదాలు తెలుపుతూ సత్కరించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు కూడా ఆమెను సత్కరించి, ఏకగ్రీవంగా ఎన్నిక కాబోతున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాలపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు యల్లావుల మాధవ, మేదరమిట్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు కూరపాటి విజయభాస్కర్, పార్టీ నాయకులు కంకణాల సుబ్బులు నాయుడు, కూరపాటి శ్రీను, బత్తల శ్రీను, ముత్తం మాల్యాద్రి మల్లెబోయిన మాలకొండ రాయుడు, కన్నె వెంకటేశ్వర్లు, కొండూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మేర అభ్యర్థి శ్రీ శిల్పకు అడుగునా బ్రహ్మారథం

--ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల, ఎంపీ మాగుంట





**ఒంగోలు, కలంకౌంటర్ :** నగరంలోని కార్పొరేషన్ ఎలక్షన్స్ లో భాగంగా ఆదివారం ఉదయం నుండి 11,12,13 డివిజన్ లలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో పాల్గొన్న ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి. ఈ ప్రచారంలో వారికి అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు . ఈ సందర్భంగా కూటమి పార్టీల మేయర్ అభ్యర్థి శ్రీ శిల్ప, బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి లు బలమూరి విజయ లక్ష్మి , టీడీపీ అభ్యర్థి కల్లూరి ప్రసూన టీడీపీ అభ్యర్థి గద్దల శ్రావణ్ కు మద్దతుగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. అభ్యర్థుల అందరకూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అలాగే, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందిస్తున్న ప్రయోజనాలను ఇంటింటికీ వెళ్లి వివరిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించి, స్థానిక అభివృద్ధికి సహకరించాలని ఓటర్లను కోరారు.

## బిజెపి ఛైర్మన్ అభ్యర్థి కోసం అగ్రనేతల అవస్థలు

- ఇండిపెండెంట్ అభ్యర్థి శివసాయి ప్రతాపరెడ్డి ప్రచారానికి స్వస్తి
- క్షేత్రస్థాయిలో టిడిపి కౌన్సిలర్ ల తీవ్ర వ్యతిరేకత
- అదునుగా వైఎస్సార్ సీపీ బరిలో ఉన్న టిడిపి కౌన్సిలర్ లకు గాలం



బిజెపి ఛైర్మన్ అభ్యర్థి జెవి నారాయణ...



వైఎస్సార్ సీపీ ఛైర్మన్ అభ్యర్థి డా. భూమా బాల నరసింహారెడ్డి

**గిద్దలూరు,కలంకౌంటర్ :** మున్సిపల్ ఎన్నికలలో రోజుకో విధంగా వ్యూహాలు మారుతున్నాయి. కూటమి పొత్తులో భాగంగా మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా బిజెపి నుండి ఛైర్మన్ అభ్యర్థి గా డాక్టర్ జెవి నారాయణను ఎంపిక చేసింది. బిజెపి ఎంపిక చేసిన ఛైర్మన్ అభ్యర్థి పై టిడిపి వర్గాలలో తీవ్ర వ్యతిరేకత రావడంతో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ఇండిపెండెంట్ గా నామినేషన్ దాఖలు చేసిన సంగతి విదితమే. అయితే కూటమి పొత్తుకు విఘాతం కలగకూడదని బిజెపి రాష్ట్ర నాయకత్వం పట్టుబట్టడంతో ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి నామినేషన్ ఉపసంహరించుకున్నారు. అయితే ఇండిపెండెంట్ గా నామినేషన్ వేసిన శివసాయి ప్రతాపరెడ్డిని రంగంలో ఉంచి టిడిపి కౌన్సిలర్ లు , పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇండిపెండెంట్ శివ సాయి ప్రతాపరెడ్డి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కి సన్నిహితుడు, బంధువు కావడంతో బిజెపి అతడిని సైతం ప్రచారం చేయకూడదంటూ పట్టుబట్టింది. వ్యవహారం చక్కబెట్టడం కోసం టిడిపి ఎంఎల్సీ బిటి నాయుడు, టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి, రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ లు బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు తో మంతనాలు జరిపారు. ఎట్టకేలకు బలవంతం చేసి ఇండిపెండెంట్ అభ్యర్థి శివసాయి ప్రతాపరెడ్డి మద్దతు ఇస్తున్నట్లు, ప్రచారం నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఇక్కడే పెద్ద ట్విస్ట్ ఉంది. ఎన్నికలు అంటే ఊరికే తిరిగి ప్రచారం చేయడం కాదని, ప్రత్యర్థిని ఎదుర్కొనే సామర్థ్యం బిజెపి అభ్యర్థి నారాయణకు ఉందా అని టిడిపి శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. వైఎస్సార్ సీపీ ఛైర్మన్ అభ్యర్థి భూమా నర్సింహారెడ్డి తో లోపాయికారీ ఒప్పందంతోనే బిజెపి రాష్ట్ర నేతలను అడ్డుపెట్టుకుని నాటకమాడుతున్నాడంటూ టిడిపి శ్రేణులు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఆర్థికంగా బలమైన వ్యక్తి కావడంతో డబ్బు సంచులు కుమ్మరించి ఓట్లు కొనుగోలు చేస్తున్నారని విమర్శిస్తున్నారు. వార్డులలో వైఎస్సార్ సీపీ ని ఎదుర్కొనే సత్తా నారాయణ కు ఉందా అని ప్రశ్నిస్తున్నారు. ఇదే అదనుగా పలువురు వార్డు కౌన్సిలర్ లను లోపాయికారిగా వైఎస్సార్ సీపీ బేరసారాలు జరుపుతుందని అంటున్నారు. కూటమి పొత్తు పేరుతో బిజెపి పరోక్షంగా వైఎస్సార్ సీపీకి సహకరిస్తుందా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే పలు వార్డులలో టిడిపి కౌన్సిలర్ లు కేవలం తమ గెలుపు కు మాత్రమే పరిమితం కావాలని, బిజెపి ఛైర్మన్ అభ్యర్థికి సహాయనిరాకరణ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కూటమి లో ఏర్పడిన సమస్యలను బిజెపి ఛైర్మన్ అభ్యర్థి, నాయకులు ఎలా ఎదుర్కొంటారో, వైఎస్సార్ సీపీ ఏవిధమైన వ్యూహం తో ఎన్నికలలో ముందుకు వెళ్తుందో చూడాల్సి ఉంది.

## శరత్కాల షోడశ యజ్ఞ మహోత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహించాలి

-దేవాదాయ శాఖ అదనపు కమిషనర్



**చందోలు (బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాపట్ల జిల్లా చందోలు గ్రామంలోని శ్రీ బండ్లమ్మ బగళాముఖి అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహిస్తున్న శ్రీ బగళాముఖి శరత్కాల షోడశ యజ్ఞ మహోత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ ఎస్. చంద్రశేఖర్ ఆజాద్ ఆలయ కార్యనిర్వహణాధికారికి సూచించారు. ఆదివారం యజ్ఞ మహోత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన, శ్రీ చక్రపీఠంపై కొలువుదీరిన శ్రీ షోడశీ మహాదేవి అలంకారంలో ఉన్న శ్రీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న శరత్కాల షోడశ యజ్ఞ మహోత్సవాల విశేషాలను కార్యనిర్వహణాధికారి జి. నరసింహమూర్తిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యజ్ఞ మహోత్సవాల నిర్వహణపై భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తుండటం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో కార్యక్రమాలను మరింత మెరుగ్గా నిర్వహిస్తూ, ప్రతి సంవత్సరం ఈ యజ్ఞ మహోత్సవాలను కొనసాగించేలా అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని ఈవోకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని వార్షిక ఉత్సవంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆదివారం సెలవు దినం కావడంతో సుదూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు చందోలు క్షేత్రానికి తరలివచ్చి శ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్ కలకోట చక్రధర్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారనీ ఆలయ కార్యనిర్వహణాధికారి జి. నరసింహమూర్తి వెల్లడించారు.

## హోరెత్తుతున్న కూటమి మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి పద్మావతి ఎన్నికల ప్రచారం





**నర్సీపట్నం,కలంకౌంటర్ :** మున్సిపాలిటీలో కూటమి ఛైర్‌పర్సన్ అభ్యర్థి చింతకాయల పద్మావతి ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. ఇప్పటికే ఆమె 33 వార్డుల్లో విస్తృత పర్యటన పూర్తి చేసుకున్నారు. మహిళలు, యువత స్వచ్ఛందంగా తరలివచ్చి హారతులు పడుతూ, పూల వర్షం కురిపిస్తున్నారు. ఆదివారం 35, 36, 37వ వార్డుల పరిధిలోని శివపురం, ధనిమిరెడ్డి వీధి, మేదర వీధి, బెహరా వీధులలో కౌన్సిలర్ అభ్యర్థులు పైల గోవిందు, సుతాపల్లి సుబ్బలక్ష్మి, తమలపాకులు సౌమ్యలతో కలిసి పద్మావతి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.

## మున్సిపల్ ఎన్నికలలో నలుగురు ఆర్యవైశ్య కౌన్సిలర్ అభ్యర్థులు

- టిడిపి నుండి గర్రె సాయినాథ్, నటుకుల శ్వేత
- వైఎస్సార్ సీపీ నుండి కనుమర్లపుడి శివశంకర్, పోలేపల్లె పద్మావతి




11వ వార్డు టిడిపి కౌన్సిలర్ అభ్యర్థిగా నటుకుల శ్వేత



13వ వార్డు టిడిపి అభ్యర్థి గర్రె సాయినాథ్

**గిద్దలూరు,కలంకౌంటర్ :** మున్సిపల్ ఎన్నికలలో నలుగురు ఆర్యవైశ్య కౌన్సిలర్ అభ్యర్థులు రంగంలో నిలిచారు. 11వ వార్డు నుండి టిడిపి కౌన్సిలర్ అభ్యర్థిగా నటుకుల శ్వేత 13వ వార్డు నుండి గర్రె సాయినాథ్ లు రంగంలో నిలిచారు. వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ అభ్యర్థులుగా 11 వ వార్డు నుండి పోలేపల్లె పద్మావతి, 13వ వార్డు నుండి కనుమర్లపుడి శివశంకర్ లు పోటీ చేస్తున్నారు. సామాజిక వర్గాల ఎంపిక ప్రక్రియలో 11,13 వార్డుల నుండి పరస్పరం ఆర్యవైశ్యులనే టిడిపి, వైఎస్సార్ సీపీ లు పోటీకి దింపాయి. వీరి గెలుపును ఇరుపార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో పోటీ నువ్వా నేనా అన్నట్లు ఉండనుంది..

OWNER, PUBLISHER AND EDITOR BY : CH.VASAVIDEVI, PRINTED AT : SANAM VENKATA RAJASEKAR ARUNODAYA NOTE BOOK MANUFACTURERS PVT LMT, 33-5-9, 3RD FLOOR, PAPAIAH STREET, SEETHARAMPURAM, VIJAYAWADA, KRISHNA , AP - 520002. PRGI NO. APTEL/2016/69464. CELL 9346935672.